
ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం | 2 | జూన్ | 2025 | పేజీలు: 5




## సేద తీరుతున్న వానరం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్1 (ప్రజాజ్యోతి):** ఓ పక్క వాన మరో పక్క ఎండ వేడిమితో వాతావరణం ఉక్కిరి బిక్కిరి చేస్తున్న వేళ ఏ జీవి కైన కాస్త సేద తీరుతేనే కాసింత ఉపశమనం.నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్ కాలనీలో ఓ ఇంటి లోని మామిడి చెట్టు నీడలో వానరం హాయిగా విశ్రాంతి తీసుకుంటున్న దృశ్యం కేమరాకు చిక్కింది. వాటిని పంపడానికి ఎంత ప్రయత్నం చేసినా మగత నిద్రలో వున్న వానరం తనను కాదనట్టు అసలు పట్టించు కోకుండా తనివితీర విశ్రాంతి తరువాతే అక్కడి నుండి జారుకుంది.

# నేడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### ఆదిలాబాద్‌లో ఏర్పాట్లు పూర్తి ..
### ముస్తాబైన కలెక్టరేట్
### హాజరు కానున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి) నేడు (సోమవారం)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోనున్నారు. అందుకు ఆదిలాబాద్ లో అధి కారులు ఏర్పాట్లు పూర్తి చేశా రు. ఇందుకు కలెక్టరేట్ ను ము స్తాబు చేశారు. తెలంగాణ రా ష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సం దర్భంగా కలెక్టరేట్ ను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అ లంకరించారు. అదిలాబాదులో జరిగే తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవాలకు ముఖ్య అ తిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ సలహాదారు మహ్మద్ ష బ్బీర్ అలీ హాజరు కానున్నా రు. మొదట ఆర్ఎండ్ బి అతి థి గృహం వద్ద ఉన్న తెలం గా ణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళుల ర్పిస్తారు. అనంతరం తెలం గా ణ చౌక్ వద్ద ఉన్న ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి వందన సమర్ప ణ చేస్తారు. అనంతరం 10 గం టల కు కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జాతీయ త్రివర్ణ ప థాకాన్ని ముఖ్య అతిథి ఎగుర వేస్తారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించి కొత్త గా అధికారం లోకి వచ్చిన కాం గ్రెస్ ప్రభుత్వం గత రెండు సం వత్సరాల కాలంగా చేపడుతు న్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ఈ సందర్భంగా షబ్బీ ర్ అలీ వివరించనున్నారు. ప్ర భుత్వం ప్రారంభించనున్న

..మిగతా 2లో



### ఎమ్మెల్యే చేతుల మీదుగా
## ల్యాప్‌టాప్ అందజేత
### విద్యార్థులు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి
### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, జూన్ 01(ప్రజాజ్యోతి)** కాసిపెట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత ల కుమారుడు ఆశ్రిత్ ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ క్యాంప్ కార్యాలయంలో శాలువతో సన్మానించి ల్యాప్ టాప్ ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు.విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జాతీయ స్థాయి జె ఈ ఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ లో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిసి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేసిందన్నారు.ఏల్లప్పుడూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు . అనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ మా మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు.అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని తీగల శ్రీనివాస్ రావు కాసిపెట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా
# పోలీసులకు పథకాలు

### జిల్లాలో ఏడుగురికి సేవా పథ కాలు
### ఒకరికి ఉత్తమ సేవ పథకం, ఆరుగురికి సేవా పథకాలు
### పథకాలు అందుకోనున్న వారికి
### అభినందనలు తెలిపినజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



2

# వడ్డీ వ్యాపారులపై కొరడా

### ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి
### జిల్లా వ్యాప్తంగా 11 మండలా లలో 20 బృందాలచే ఆకస్మిక దాడులు
### జిల్లాలో 11 కేసుల నమోదు, పలువురు నిందితుల అరెస్టు
### వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేప ర్లు, చెక్కులు, రిజిస్టర్లు, స్థలాల డాక్యుమెంట్స్ స్వాధీనం
### ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, రూరల్, బోథ్, భీంపూర్, తాంసి, బేల, ఉట్నూ ర్, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్ మండలాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు
### అక్రమ వ్యాపారాలు చేసే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
### లైసెన్సు లేని వడ్డీ వ్యాపార స్తులపై కఠిన చర్యలు

5



## నేడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**మొదటి పేజీ తరువాయి...**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఈ సందర్భంగా ప్రారంభించను న్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన, స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంగా కొత్త గా నిరుద్యోగుల ఉపాధి కల్పిం చేందుకు ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరైన రుణాల ధ్రువపత్రా లను లబ్దిదారులకు అంద జే యనున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప లువురు ఉద్యోగులకు, పోలీసు లకు ఉత్తమ సేవా పథకాలను సైతం అందజేయనున్నారు.

**నేటి ప్రజావాణి వాయిదా**

ప్రతి సోమవారం ప్రజల సమ స్యల పరిష్కారం కోసం చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని వా యిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రకటించారు. తెలం గాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా ప్రజావాణి కా ర్యక్రమం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మళ్లీ వచ్చే సోమవారానికి ఈ ప్రజావాణి ని వాయిదా వేసినట్టు తెలిపారు. జిల్లా ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం (2 న) ఎవరు కూడా కలెక్టరేట్ కు పిర్యాదు లు ఇవ్వడానికి రాకూడదని ఆయన పేర్కొన్నారు.ద

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పోలీసులకు పథకాలు

**జిల్లాలో ఏడుగురికి సేవా పథ కాలు**

**ఒకరికి ఉత్తమ సేవ పథకం, ఆరుగురికి సేవా పథకాలు**

**పథకాలు అందుకోనున్న వారి కి అభినందనలు తెలిపినజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీ సులకు కొత్తగా ప్రభుత్వం పథ కాలు ప్రకటించింది. జిల్లాలో ఏడుగురికి సేవా పథకాలు ల భించాయి. ఒకరి కి ఉత్తమ సే వా పథకం లభించగా ఆరుగురి కి సేవా పథకాలు ప్రకటించింది. వీరికి తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవం సందర్భంగాఈ పథకాలను వారికి అందించ నున్నారు. ఉత్తమ సేవా పథకా లు అందుకోనున్న వారికి జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ అభి నందనలు తెలిపారు. ఉత్తమ సేవా పథకం అందుకో నున్న వారిలో కె నర్సయ్య, సబ్ ఇన్స్ పెక్టర్, పి సి ఆర్ ఆదిలాబాద్ కాగా సేవా పథకం అందుకో నున్న వారిలో కే విష్ణు ప్రకాష్, సబ్ ఇన్స్పెక్టర్, టూటౌన్ పోలీ స్ స్టేషన్ ఆదిలాబాద్, బి రవీం దర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గు డిహత్నూర్ పోలీస్ స్టేషన్,ఎ నాగేశ్వర్, కానిస్టేబుల్, గాది గూడ పోలీస్ స్టేషన్, కె కిషన్, ఏఆర్ కానిస్టేబుల్ అదిలాబా ద్, ఏ రాము, ఏఆర్ కానిస్టేబు ల్, అదిలాబాద్, సిహెచ్ గోపా ల్, కానిస్టేబుల్, గాదిగూడ పో లీస్ స్టేషన్ లు ఉన్నారు. వీరం తా నేడు (సోమవారం) జరుగ నున్న తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవం సందర్భంగాఈ పథకాలు అందు కోనున్నారు.

# జొన్న రైతులకు అందని పైకం...

## కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్న!

**జొన్న పంట డబ్బులు రాక రైతుల ఇబ్బందులు**

**జొన్న పంట డబ్బులు వెంటనే చెల్లించాలి.. బిఆర్ఎస్ నాయకులు**



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 1** బజార్ హత్నూర్ మండలం లోని రైతులు మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన జొన్న పంట డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం తో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని బీ ఆర్ స్ పార్టీ మండల కన్వీనర్ రాజారాం, మాజీ రాష్ట్ర నెడ్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమయ్య లు అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ. రైతుల నుంచి కొనుగోలు చేసిన జొన్నలకు సంబంధించి డబ్బులు రైతుల ఖాతాల్లో ఇంకా జమ కాలేదు సుమారు నెల గడిచిపోతున్న తమ ఖాతాలో డబ్బులు జమ చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు నెల క్రితం ప్రభుత్వం కొనుగోలు చేసిన జొన్నల డబ్బులు ఇప్పటిదాకా జమ కాకపోగా భారీ మొత్తంలో కొనుగోలు జరిగిన జొన్నల విషయంలోనూ ప్రభుత్వం నుంచి డబ్బులు చెల్లింపులు జరగకపోవడంతో రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు నేడు రేపు అంటూ అధికారులు చెబుతున్నప్పటికీ తాజాగా జరుగుతున్న పరిణామాలను బట్టి డబ్బులు జమ అయ్యే పరిస్థితిలో లేవని త్వరలోనే రైతులు సంఘటితమై ఆందోళనకు దిగుతామని చర్చలు జరుగుతున్నాయి బజార్హత్నూర్ మండల ఆయా గ్రామాల రైతుల నుంచి జొన్నలు కొనుగోలు చేశారు గతంలో ఎప్పుడూ లేనివిధంగా క్వింటాలుకు 3370 రూపాయల ధర వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. పెద్ద మొత్తంలో జొన్న పంట సాగు చేసిన రైతులు మద్దతు ధర దండిగా ఉండడంతో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకున్నారు. అయితే చెల్లింపుల విషయంలో తాత్సారం జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు జాప్యానికి కారణాలు అధికారుల వద్ద లేకపోగా తాము ఏమీ చేయలేమని ప్రభుత్వం నుంచి నేరుగా ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అధికారులు సెలవిస్తున్నారు . అయినా ఇప్పటి వరకు జొన్న పంట డబ్బులు ఖాతాల్లో జామ కాక పోవడం తో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికే ఖరీఫ్ సీజన్ మొదలవ్వడం తో పండించిన పంట డబ్బులతో అయినా గింజలు, మందులు కొనుకుందాం అంటే జొన్న పంట డబ్బులు పడలేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఒక పక్క కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులువేయక రైతుల కు ఎగనామం పెడుతూ ఉంటే కనీసం అమ్ముకున్న పంటకు డబ్బులైన సరైన సమయం లో రైతుల ఖాతాలో జామ చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండేవీ కావని వారు వాపోతున్నారు. జొన్నలు కొనుగోలు చేసిన వారం రోజుల వ్యవధిలోనే డబ్బులు జమ చేస్తామని చెప్పిన కొనుగోలు కేంద్రాలు నిర్వహకులు అధికారులు తాజాగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విషయంలో చర్యలు తీసుకోకపోవడం రైతుల ఆందోళనకు కారణం అవుతున్నది. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు మళ్ళ( షొకారి వ్యాపారుల )వద్ద బాకీలు చేసి గింజలు కొనుకునే పరిస్థితి తెచ్చింది అని అన్నారు..కావున ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకోని జొన్న పంట డబ్బులు జామ అయ్యే విధంగా చూడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అందె ప్రకాష్, జనార్దన్,జ్ఞానేశ్వర్, నగేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు.. నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పించడమే ఎస్‌విఈపి ఉద్దేశం





**ఆదిలాబాద్ ఆదనపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జె గో విందరావు**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలోని నిరు ద్యోగులకు స్వయం సహాయక సంఘంలోని నిరుపేద, పేద మ హిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేయడమే స్టార్ట్ అప్ వి లేజ్ ఎంటర్ ప్రీన్యూర్ షిప్ ప్రో గ్రాం జాతీయ గ్రామీణ జీవన ఉపాధి మిషన్ యొక్క ఉద్దేశ్య మని ఆదిలాబాద్ ఆదనపు జి ల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అ ధికారి జే గోవిందరావు అన్నా రు. శనివారం సాయంత్రం బోథ్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాల యంలో బోథ్ ఎస్ వి ఈ పి క్లస్ట ర్ పరిధిలోని నేరడిగొండ, బజా ర్ హత్నూర్, బోథ్, మండలాల నుంచి ఎస్వీ ఈ పి సి ఆర్పి ఈ ఎస్ గా ఎంపికైన సి ఆర్పి లకు ఎస్ వి ఈ పి ప్రాజెక్ట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉ పాధి లేక రోజు రోజుకు నిరు ద్యోగ సమస్య పెరుగు తుంద ని, స్వయం సహాయక సంఘా లు ఉన్న నిరుపేద పేద మహిళలను గుర్తించి స్వయం ఉపాధి పథకాలపై వారికి అవగాహన కల్పించడం, పెట్టుబడి కోసం కావలసిన రుణాలను ఎ స్ వి ఈ పి ప్రాజెక్టు ద్వారా అంద జే యడం ఈ ప్రాజెక్టుకు ఒక ఉద్దే శ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేరుకుపోయిన నిరుద్యోగ సమస్యను ఉపాధి లేక ఎందరో మంది ఉపాధి అ వ కాశాల కోసం ఎదురుచూసే వారికి స్వయం ఉపాధిగా ఎం చుకొని ఉపాధి పొందడానికి ముందుకు వచ్చేవారికి ఎస్ వి ఈ పి ప్రాజెక్టు ద్వారా రుణ ఆర్థి కసాయం అందించి ఆర్థికంగా పేదవారిని బలోపేతం చేయ డంలో ఎస్ ఈ ఈ పి సీ సిఆ ర్పిల పాత్ర చాలా కీలకమని అ న్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఉపాధి అవకాశా లు కలగాలంటే క్షేత్రస్థాయిలో ప్రతి సంఘం సభ్యురాలకు అ వగాహన కల్పించి జీవన పా దుల కోసం ఎన్నిరకాల ఉపా ధి అవకాశాలు ఉన్నాయి. వా రికి అవగాహన కల్పించి వాటి కావలసిన టువంటి విధులు రుణాలు ఏ విధంగా అందిం చాలి వాటిపై వివరించారు. ఎస్ వి ఈ పి డి పి యం శేషా రావు మాట్లాడుతూ క్షేత్రస్థా యిలో పనిచేసే ఎస్ వి ఈ పి సి ఆర్పిలు ఇష్టపడి, కష్టపడి పేదవారి అభివృద్ధి కోసం పని చేయాలని, చుట్టాలు, బంధు వులు సొంత లాభం కాకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపి క చేసి ప్రస్తుతం వారు చేస్తున్న వ్యాపారాలు గుర్తించి వాటిపైనే పెట్టుబడి పెట్టి మరింత వ్యా పారం పెరిగేలా చూడాలని కో రారు. ఈ ప్రాజెక్టులో ఎటు వం టి అవకతలకు పాల్పడకుండా నీతి, నిజాయితీ తో ప్రతి ఒక్క రు పని చేయాలని అన్నారు. ఎస్ వి ఈ పి ఎం జి మాధవి మాట్లాడుతూ పని చేసే ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలని, ఎస్వీ ఈ పి ప్రొఫార్మాని ఏ వి ధంగా ఫీల్ చేయాలి, క్షేత్రస్థా యిలో ఉపాధి కోసం ఎంచుకు నే వారికి ఏ విధంగా సర్వే చే యాలని సిఆర్పిలకు వివరిం చారు. అనంతరం భీమా సఖి యోజన పథకం గురించి వివ రించారు ఈ భీమా పథకంలో ఏజెంట్ గా పనిచేయడానికి ముందుకు వచ్చే మహిళలకు స్టయిఫండ్ రూపంలో మొదటి సంవత్సరం రూ.7000 లు, రెం డవ సంవత్సరం రూ.6000 లు, మూడవ సంవత్సరం రూ. 5000 రూపాయలు అందజే యడం జరుగుతుందని అ న్నా రు. ఈ సమావేశంలో బోథ్ ఏ పిఎం మాధవ్, సీసీలు ఎస్ వి ఈ పి సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కూచిపూడి కళాకారుల ప్రతిభ

### తెలుగువారి గొప్ప నృత్య సంపద కూచిపూడి

**బెల్లంపల్లి,జూన్ 01(ప్రజాజ్యోతి)** భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలన్నీ దేవుళ్లను ఆరాధిస్తూ కొనసాగుతాయి. అందుకే ఆయా అంశాలకు కళాకారులు పలికించే భావాల్లో ఆ భగవంతున్ని సాక్షాత్కరిస్తాడని వక్తలన్నారు. శ్రీ చక్ర ఆర్ట్స్ లయన్ డా.రంజిత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని టాలీవుడ్ ఫిలిం అవార్డ్స్ 2025 ఫెస్టివల్ ను హైదరాబాద్ త్యాగరాయగానసభ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు చక్కటి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. ఈ నాట్యోత్సవంలో మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు, నేషనల్ లెవెల్ డా. ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత, నాట్య విభూషణి శ్రీ అన్నం కల్పన శిష్యులు సాధిక, అలోఖి, కూచిపూడి నాట్య ప్రదర్శనలు చెశారు. వారి ప్రతిభను గుర్తించి. “గరుడ అవార్డు” ను ప్రధానం చెసారు.. అనంతరం గరువు కల్పన ను “స్వర్ణ నంది అవార్డ్” తో ఘనంగా సన్మానించి సత్కరించారు..

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

**జైనూర్, జూన్ 1 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

# జిల్లాలో నకిలీ విత్తనాలపై పోలీసుల ప్రత్యేక ఆపరేషన్స్

**వారం రోజుల వ్యవధిలో మూ డు కేసుల నమోదు, ఐదుగురి అరెస్ట్**

**ఇప్పటివరకు 78 నకిలీ విత్తన ప్యాకెట్లు, 10 కిలోల లూజ్ వి త్తనాలు స్వాధీనం**

**నకిలీ విత్తనాలు, ఎరువుల పై ఉక్కుపాదం**

**నకిలీ విత్తనాల రవాణా, విక్ర యాలపై ప్రత్యేక నిఘా**

**ప్రజలు నకిలీ విత్తనాల పై పూ ర్తి అవగాహనను కలిగి ఉండా లి**

**రైతులు నకిలీ విత్తనాలను, లూజ్ విత్తనాలను కొనుగోలు చేయవద్దు**

**విత్తన ప్యాకెట్లపై సరైన లేబు ల్, తయారీ డేట్, ఎక్స్పైరీ డే ట్ ఉండేలా చూసుకోవాలి**

**నకిలీ విత్తనాలపై ఎలాంటి స మాచారం ఉన్న 871265996 5 నెంబర్ కు సంప్రదించాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి)** జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఒక పత్రిక ప్రకటన వి డుదల చేస్తూ, జిల్లాలో సిసిఎ స్ బృందం ఆధ్వర్యంలో పోలీ సు టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, గతం వా రం రోజుల వ్యవధిలో మూడు కేసులను నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపా రు. నమోదైన మూడు కేసుల లో ఏడుగురి పై కేసు నమోదు చేసి, ఐదుగురిని అరెస్టు చేయ డం జరిగింది అని తెలిపారు. అమాయక ప్రజలను ఆదివాసి ప్రజలకు నకిలీ విత్తనాలను అందించి మోసం చేసే ఏ ఒక్క రిని జిల్లా పోలీస్ యంత్రాంగం విడిచి పెట్టదని తెలిపారు. వా రి పట్ల కఠినంగా వ్యవహరించ డం జరుగుతుందని తెలిపారు.



నకిలీ విత్తనాల రవాణా, విక్ర యాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి నిఘా వ్యవస్థ ను అప్రమత్తం చేయడం జరి గిందని తెలిపారు. ప్రజలకు న కిలీ విత్తనాలపై పూర్తి అవగా హన కలిగి ఉండాలని, ప్రజలు రైతులు ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన దుకాణా లలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగో లు చేసే ముందు విత్తన ప్యాకె ట్లపై సరైన లేబుల్, తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ ఉండేలా చూ సుకోవాలని, విత్తనాలను తీసుకున్న తర్వాత దుకాణ యజమాని వద్ద నుండి బిల్లు ను గ్రహించాలని సూచించారు. ప్రజలు నకిలీ విత్తనాలను, లూజ్ విత్తనాలను కొనకపోవ డం శ్రేయస్కరమని, అలాంటి వారి సమాచారాన్ని డయల్ హండ్రెడ్ లేదా 8712659965 నెంబర్ కి అందజేయాలని, అం ద జేసిన వారి వివరాలను గో ప్యంగా ఉంచ బడతాయని తె లియజేశారు. నమోదైన మూ డు కేసులలో ఇచ్చోడ మండ లంలో నలుగురిపై కేసు నమో దు కాగా, బేల మండలంలో ఇద్దరిపై కేసు నమోదవడం జరి గిందని, శనివారం తలమడు గు మండలంలో ఒకరిని అరె స్టు చేయడం జరిగిందని తెలి పారు. ఈ మూడు కేసులలో దాదాపు 78 నకిలీ విత్తన ప్యా కెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదేవిధంగా బేల లో నమోదైన కేసులో 10 కిలో ల లూజ్ విత్తనాలను స్వాధీ నం చేసుకోవడం జరిగిందని తె లిపారు. ఈ పోలీసు సిసిఎస్ బృందాలు ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల ను అరికట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో కేసులు న మోదైన వారి పై ప్రత్యేకంగా దృ ష్టి సారించి వారి కదలికలపై ని ఘా ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు.

# ఆవు దూడను చంపిన కేసులో నిందితుడు అరెస్ట్

**ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి జైనథ్ సిఐ డి సాయినాథ్**

**కత్తితో ఆవు దూడను చంపి, అటవీ జంతువుల మాంసం గా అమ్మే ప్రయత్నం చేయాలను కున్న నిందితుడు**


**నిందితుడిపై ఇదివరకే దొంగత నం కేసులు, ఫారెస్ట్ కేసులు, సస్పెక్ట్ షీట్ నమోదు**

**గోవధ నిషేధం, ఆవులను చం పినా చట్టరీత్యా కఠిన చర్యలు**

**ప్రస్తుతం రౌడీ షీట్ ఓపెన్**

**చాకచక్యంగా నిందితులను పట్టుకున్న జైనథ్ సిఐ, ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి)** శనివారం గిమ్మ గ్రామ శివారు ప్రాంతంలో ఆవు దూడను కత్తి తో పొడిచి ప్రాణాపాయ స్థితి లో ఉన్నదని సమాచారం తెలి సిన వెంటనే జైనథ్ సిఐ డి సా యినాథ్, ఎస్సై లు వెటర్నరీ డాక్టర్ తో కలిసి సంఘటన స్థ లానికి వెళ్లగా, అక్కడ కొన ఊ పిరితో ఉన్న దూడను బ్రతికిం చే ప్రయత్నం చేసినారు. కత్తితో ఆవు దూడను పొడిచిన కార ణంగా కొద్దిసేపటికి ఆవు దూడ ప్రాణాలను విడిచింది. ఈ సం ఘటన లో జైనథ్ సీఐ, ఎస్ఐ గౌతమ్ లు విచారణ చేపట్టగా ఆవు దూడ సిరిసన్న గ్రామానికి చెందిన సాయికుమార్ ది అని తేలింది. బాధితుడు ఆవు దూ డను పరిశీలించి తనదే అని ధ్రువీకరించారు. ఆవు ను చం పడానికి ఉపయోగించిన ఆ యుధం వేటకు ఉపయోగించే బల్లెం లా ఉందని, దాని అధా రంగా విచారణ ప్రారంభించిన జైనథ్ సిఐ, గిమ్మ గ్రామం కి చెందిన వ్యక్తి రాథోడ్ సంజయ్ మీద అనుమానంతో అతనిని ఆదివారం అదుపులోకి తీసు కుని





విచారణ చేయగా అతను నేరాన్ని ఒప్పుకోవడం జరిగింద ని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితుడు జైనథ్ మండలం గిమ్మ గ్రామా నికి చెందిన వ్యక్తి అని,ఇతనిపై ఇదివరకే మేకలు దొంగతనం చేసిన కేసు, గుడిలో దొంగత నం చేసిన కేసు, ఫారెస్ట్ కేసులు నమోదు అయి ఉన్న విషయా న్ని తెలిపారు. ఇతను ఇలా చంపిన ఆవుదూడను అటవీ జంతువుల మాంసం గా విక్ర యించే ప్రయత్నం చేస్తాడని వి చారణలో తేలిందని తెలిపా రు. ఇతనిపై జైనథ్ పోలీస్ స్టేష న్ లో 135 క్రైమ్ నెంబర్ తో కేసు నమోదు చేయడం జరిగిం దని తెలిపారు. ఇట్టి కేసు నేర స్తుని పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జైనథ్ సిఐ, ఎస్ఐలను జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపిఎస్ అభినందిం చారు. ఆవులను చంపినా, అక్రమంగా రవాణా చేసినా, అక్రమంగా అమ్మిన చట్టరీత్యా నేరంగా పరిగణించ బడు తుం దని, వారిపై కఠిన చర్యలు తీ సుకుంటామని, ఉల్లంఘించిన వారిపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చే య బడతాయని హెచ్చరించా రు.

## రెబ్బెన మండలం గోలేటి సంత స్థలంలో రైతులు రాజకీయ పార్టీలతో సమావేశం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకేడి, జూన్ 01( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని సింగరేణి గోలేటి ఓపెన్ కాస్ట్ కోసం భూమికి ఎకరానికి 70 లక్షల రూపాయలు చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఈరోజు అఖిలపక్షం రైతుల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. రెవిన్యూ అధికారులు సింగరేణి యాజమాన్యం ఇద్దరు కూడా కుమ్మక్కై గోలేటి భూమి వ్యాల్యూషన్ 20 లక్షల రూపాయలు ఉండగా కేవలం రెండు లక్షల 50 వేలుగా చూపించి రైతులకు కేవలం ఎకరాకు 7 లక్షల 50 వేల రూపాయలు మాత్రమే ఇస్తూ మోసం రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్. రాష్ట్ర ప్రభుత్వం గా వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో గోలేటి ఓపెన్ కాస్ట్ ను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, బి ఆర్ ఎస్ తోట లక్ష్మణ్,కాంగ్రెస్ కేసరి కిషన్ గౌడ్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సోనాపూర్ పటేల్ కుమురం దొందే రావు,మధుకేర్ గౌడ్,సీపీఐ మండల కార్యదర్శి రాయిల్లా నర్సయ్య, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మీ ఐఎఫ్టియు తిరుపతి, బిజెపి నవీన్ గౌడ్,,రైతులు మల్లయ్య, కోరాళ్ల రాజేందర్, సురేందర్ రాజు,సంఘం శంకర్, ధర్మ,లచు పటేల్,కొమ్మ శేఖర్, రమేష్,మహేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని నిర్మాణం అంటున్న యువకులు

**జవహర్ నగర్ పాఠశాలలో నాణ్యత లేని ప్రహరీ గోడ నిర్మాణం పై పిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు**



**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి జూన్ 1** బజార్హత్నూర్ కేంద్రంలో జవహర్నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం గతంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా రూపాయలు 5 లక్షలు నిదులు మంజూరు అయ్యాయి. అయితే ఈ పనులు ఇటీవల ప్రారంభం చేసి పనులను చేపట్టారు. కానీ ఈ పనులలో నాణ్యతలేదని జవహర్ నగర్ కాలనీ వాసులు బి. నర్సయ్య, బాలే కార్తీక్, సర్కిల్ నరేష్,డోన్గరేరోహిదాస్, దర్శనకర్ కైలాస్ తదితర యువకులు, నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. కాంపౌండ్ నిర్మాణంలో వాడాల్సిన ఇసుకను పెండల వాడ నుంచి తెప్పిస్తామనిచెప్పి న సంబందిత కాంట్రాక్టర్ ఒక ట్రాక్టర్ మాత్రమే తెప్పించి మిగితా ఇసుకను లోకల్ కడెం, బంద్రేవ్ వాగులలోంచి తెప్పించి వాడుతున్నారని తెలిపారు. ఇందులో మట్టి కల్సి ఉంటుంది కనుక ప్రహరీ ఎక్కువ రోజులు ఉండదని అన్నారు. ఇనుము సైతం 12 ఎం ఎం వాడాల్సింది దానికి బదులు 10 ఎం ఎం వాడినట్లు ఆరోపించారు. అదేవిధంగా వాటర్ క్యూరింగ్ సరిగా చేయకపోవడంతో నాణ్యత లేకుండా పోతుంది.అని అన్నారు.



ఈ విషయం సంబందించిన ఇంజినీర్ చంద్ర శేఖర్ ను ఒక ప్రముఖ దిన పత్రిక విలేకరి వివరాలు ఫోన్ ద్వారా కోరగాకాలనీ వాసులు వెళ్లి ఆ పనులు ఆపించాలని అన్నారు. అయితే ఇంజనీర్ దృష్టికి వెళ్లగా తానే ఆ పనులు ఆపించాలి. కానీ ఇక్కడ కాలనీ వాసులు ఆపించాలి అనటం సరికాదు. ఇందులో అతని పాత్ర కూడా ఉన్నట్లు చెప్పకుండానే స్పష్టంగా తెలుస్తోంది. అతని విధి నిర్వాహణ కూడా నిర్లక్ష్యం, బాధ్యత రహిత్యాన్ని స్పష్టపరుస్తున్నట్లుగా అనిపించడం గమనార్హం.



## దోస్త్ మేరా దోస్త్...

# గెట్ టుగెదర్

### 26 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 1** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసుకుని 26 సంవత్సరాలు గడిచిన తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక దగ్గర కలుసుకోవడం ఆనందంగా ఉందని బజార్ హత్నూర్ ఉన్నత పాఠశాలలో చదివిన 1998ు 1999 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు చట్ల గజ్జరం. టి నారాయణ. రాజేశ్వర్. రమేష్. మురళి. అనే ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతి గదిలో జరిగిన స్మృతులను గుర్తు చేసుకొని ఉద్వి గ్నతకు లోనయ్యారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి కోసమే పనిచేస్తారని ఒకప్పటి విద్యార్థులకు నేటి విద్యార్థులకు ఉన్న వ్యత్యాసాన్ని ఉపాధ్యాయులు తెలియజేశారు. టెక్నాలజీ వ్యవస్థ పెరగడంతో కొంతమంది విద్యార్థులు చెడు వైపు ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేకల వెంకన్న. పర్సా భోజన్న. కృష్ణ. రమేష్. అమర్. నరసయ్య తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈరోజు ప్రజావాణి రద్దు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్1 ,( ప్రజాజ్యోతి ).** ఈరోజు జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# ఆ అధికారి అందరికీ ఆదర్శం

### పంచాయతీ సెక్రటరీ నుండి ఎంపీడీవో వరకు
### విధి నిర్వహణ పట్ల నిక్కచ్చిగా
### నిత్యం ప్రజలతో మమేకం
### అందరి సమన్వయంతో ముందుకు
### ప్రతి పనిలో తనదైన ముద్ర
### అందర్నీ కలుపుకొని పోయే అందరివాడు
### అతడే బోథ్ ఎంపీడీవో ఎల్ రమేష్
### ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం





**బోథ్, జూన్ 1 (ప్రజా జ్యోతి)** సామాన్య మధ్య తరగతి వ్యవసాయక కుటుంబం నిర్మల్ జిల్లా ముధోల్ మండల్ వెంకటాపూర్ గ్రామం తల్లి సాయవ్వ తండ్రి నారాయణ వీరికి ఇద్దరు సంతానం అందులో పెద్దవాడే రమేష్ తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ కష్టపడి తన కొడుకులను ప్రయోజకులను చేయాలని తపనతో ఎంత కష్టమైనా గొప్ప చదువులు చదివించారు. తన తల్లిదండ్రుల కనుగుణంగా చిన్నప్పటినుంచి వారు పడుతున్న కష్టాన్ని చూసి గొప్ప కలలు కంటూ సమాజానికి సేవ చేయాలనీ గొప్ప సంకల్పంతో చిన్నప్పటినుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుతూ అనుకున్నది సాధించారు. తన తల్లిదండ్రుల కలల సాకారాన్ని నిజం చేస్తూ వారి ఆనందాన్ని మరింతగా రెట్టింపు చేశారు. నేడు ఉన్నతాధికారిగా ప్రజలకు చేరువై సేవ చేస్తున్న ఎంపీడీవో రమేష్ పై ప్రత్యేక కథనం.

**విద్యాభ్యాసం**

ప్రాథమిక విద్యను తాను పుట్టిన గ్రామమైన వెంకటాపురంలో అభ్యసించారు. అనంతరం కళాశాల చదువును గురుకుల పాఠశాల ముధోల్ డిగ్రీని నిజాం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హైదరాబాదులో పూర్తి చేశారు. చిన్నప్పటినుంచి చదువులో చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. తన విద్యాభ్యాసం అంత కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్తి చేశారు.

**ముచ్చటగా మూడు కొలువులు**

2017లో మూడు కొలువులను సాధించి ఔరా అనిపించి అబ్బురపరిచారు. ప్రతిభకు ఎప్పుడూ పట్టమే అని నిరూపించారు. మొట్టమొదటగా నాడు పంచాయతీ కార్యదర్శి గా విధులలో చేరి కొంతకాలం వరకూ ఇచ్చోడమండలంలోని నేరేడుగొండ జి లో పనిచేశారు. అక్కడ తనదైన ముద్రను వేశారు.



**నేడు ఎంపీడీవో గా**

కార్యదర్శిగా అనంతరం ఉన్నత ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో గ్రూప్ వన్ రాసి అందులో సేవకు ప్రతిరూపమైన ఎంపీడీవో గా సెలెక్ట్ అయ్యారు. మొట్టమొదట మామడ కుబీర్ మండలాలలో పనిచేశారు. పని చేసిన ప్రతి చోట తన మార్కును ప్రతి పనిలో తనదైన మార్కును వేస్తూ ముందుకు సాగుతున్నారు. కలలు అందరూ కనవచ్చు కొందరే వాటిని నిజం చేసుకుంటారు. అందులో రమేష్ ఒకరు.

**ప్రతి కార్యక్రమంలో ఆయన పాత్ర**

ప్రభుత్వపరంగా అది ఏ కార్యక్రమమైనా విజయవంతంగా నిర్వహించి పూర్తి చేయుటలో సిద్ధహస్తుడు. ఉన్నతాధికారుల సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ పాలనను ప్రజలకు చేరువ చేయుటలో విజయవంతమైన అధికారిగా ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. నిత్యం ప్రజలు తన వద్దకు వచ్చే వారిని మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి కష్ట సుఖాలను ఓర్పుతో ఓపికగా వింటూ తనదైన విధానంలో పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**సమయ పాలనకు పెద్దపీట**

తన విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో పనిచేస్తూ ఖచ్చితమైన సమయాన్ని పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వపరంగా ప్రజలకు ఊతమిచ్చే అనేక కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నారు. ఉపాధి హామీ నీటి ఎద్దడి ప్రజా పాలన సర్వేలు అన్ని శాఖల సమన్వయంతో కిందిస్థాయి సిబ్బందిని సమయత్వం చేస్తూ ముందుకు సాగేలా చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి బోథ్ మండల చివరి ఎంపీడీవో గా ఉన్నారు.

**ఎంపీడీవో ఎల్ రమేష్**

ఆయన ప్రజా జ్యోతి తో తన అనుభవాలను పంచుకుంటూ తన కుటుంబ నేపథ్యం తన చిన్ననాటి స్మృతులు అధికారిగా తన అనుభవాలను పంచుకున్నారు. అంతేకాకుండా యువతకు సందేశాన్నిస్తూ తమను కనిపించిన తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని ఉత్తమైన పౌరులుగా లక్షణాలను అలవర్చుకొని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, ముఖ్యంగా యువత మత్తు లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తనకు ప్రకృతి అంటే చాలా ఇష్టమని ప్రతి ఒక్కరూ పచ్చదనంపై దృష్టి సారించాలని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. కష్టపడితే విజయం మన సొంతమవుతుందని దానికి పట్టుదల శ్రమ ఆత్మవిశ్వాసం అంకితభావం అలవర్చుకొని ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. తాను దిగువ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చానని పేద బడుగు మధ్యతరగతి కష్టాలను అర్థం చేసుకుంటూ తన వద్దకు వచ్చిన వారికి ఆదరిస్తూ అర్జీలను స్వీకరిస్తూ సమస్యలను సాల్వ్ చేయడానికి తనవంతుగా ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# అపూర్వ కలయిక.. ఆనందాల వేదిక

### పూర్వ విద్యార్థులు అంతా ఒక్క చోట చేరి
### ఆనంద క్షణాలు పంచుకుంటూ
### ఆత్మీయ పలకరింపులు
### రెండు దశాబ్దాల తర్వాత ఒక్కచోట



**బోథ్, జూన్ 1 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పరిచయ గార్డెన్ లో ఆదివారం 2003–04 ప్రగతి విద్యానికేతన్ లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఒకచోట సమ్మేళనమై తమ అనుభవాలను అనుభూతులను ఒకరికొకరు పలకరించుకుంటూ సరదాగా గడుపుతూ పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను సాధారంగా పూలు చల్లుతూ వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం ఒక్కొక్కరు తమ అనుభవాలను చేస్తున్న వృత్తులను స్థిరపడిన విధానాన్ని స్నేహితులతో పంచుకున్నారు. ఎక్కడెక్కడో ఉన్న ఒకే వేదిక వద్ద అందరూ కలుసుకోవడం ఒకే చోట చేరి తమకు విద్య చెప్పిన గురువులతో ఈ వేదికను పంచుకోవడం తమ జీవితాలలో మర్చిపోలేని మధురానుభూతిగా మిగిలిపోతుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే మిత్రులందరు పలు గీతాలను ఆలపిస్తూ నృత్యాలను చేస్తూ ఆనందంగా గడిపారు.

# వడ్డీ వ్యాపారులపై కొరడా

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**జిల్లా వ్యాప్తంగా 11 మండలా లలో 20 బృందాలచే ఆకస్మిక దాడులు**

**జిల్లాలో 11 కేసుల నమోదు, పలువురు నిందితుల అరెస్టు**

**వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేప ర్లు, చెక్కులు, రిజిస్టర్లు, స్థలాల డాక్యుమెంట్స్ స్వాధీనం**

**ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, రూరల్, బోథ్, భీంపూర్, తాంసి, బేల, ఉట్నూ ర్, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్ మండలాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు**

**అక్రమ వ్యాపారాలు చేసే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**లైసెన్సు లేని వడ్డీ వ్యాపార స్తులపై కఠిన చర్యలు**




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి)** రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిం డి పీడిస్తున్న వడ్డీ వ్యాపారుల పై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కఠినంగా వ్యవహరిస్తు న్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెండవసారి ఏకకాలంలో 11 మండలాలలో 20 బృందాలచే ఆకస్మిక దాడి నిర్వహించారు. ప్రజల వద్ద వడ్డీ పేరుతో వారి నడ్డి విరు స్తూ ప్రజల రక్తాన్ని పిండి పీలు స్తున్న అక్రమ వ్యాపారస్తుల గుండెల్లో ప్రశాంతత లేకుండా జిల్లా ప్రజలకు న్యాయం చేసే విధంగా జిల్లా పోలీసు యం త్రాంగం అహర్నిశలు కృషి చే స్తుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ వ్యా పారాలు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకుం టూ కేసులు నమోదు చేస్తూ వారి ఆటలను కట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆసాంఘిక కార్యకలా పాలను రూపుమాపడమేజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రధమ లక్ష్యం అని తెలిపారు. వారి ఆ దేశాల మేరకు ఆదిలాబాద్ జి ల్లాలో శనివారం ఏకకాలంలో 11 మండలాలలో 20 బృందా లచే దాడులు నిర్వహించగా 11 కేసుల నమోదు అయినట్లు వివరించారు. వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులు, రిజిస్టార్లు, స్థలాల ఇళ్ళ డాక్యుమెంట్లు, వంటి వాటిని స్వాధీనం చేసు కోవడం జరిగిందని తెలిపారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్రజల అవసరాలకు అధిక వడ్డీలను వసూలు చే స్తూ



అక్రమాలకు పాల్పడుతు న్న వారిపై చర్యలు తీసుకుం టామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపా రం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీ కి డబ్బులు ఇచ్చి దానికి బదు లుగా భూమిని తమ పేర్లపై సే ల్ డీడ్లను చేసుకోవడం మో సం, చట్టరీత్యా నేరం, అమాను షమని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఆది లాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో 4 కేసులు నమోదు. ఆ దిలాబాద్ రెండవ పట్టణ పోలీ స్ స్టేషన్ లో 1 కేసు నమోదు. మావల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదు. ఆది లాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో 2 కేసులు నమోదు. బీం పూర్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు నమోదు. తాంసి పోలీస్ స్టేషన్ లో ఒక కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.కేసులు నమోదు అయిన వారిపై ఆ యా పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 3 (5)(%ఎ%) తెలంగాణ ఏరి యా మనీ లెండర్స్ ఆక్ట్ 1349 కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

### వారి వివరాలు

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితురాలు ఫిర్యాదు మేరకు నిందితుడు అదేమల్ల నారాయ ణరెడ్డి అక్రమంగా తన ఇళ్లుని వడ్డీ చెల్లించలేరని కారణంగా సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకోవ డం జరిగిందని ఫిర్యాదుతో అ తనిపై కేసు తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుతెలిపారు.

వడ్డీ నిర్వహిస్తున్నారు అనే వి శ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలో ఉండే మోహన్ ఇం ట్లో తనిఖీ చేయగా అతని వద్ద వివిధ వ్యక్తులకు పేపర్లు, మరి కొన్ని పత్రాలు లభించినట్లు, వాటిని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. అధి క వడ్డీలతో ప్రజల రక్తాన్ని పిం డిస్తునాడనే సమాచారాన్ని అందుకున్న జిల్లా పోలీస్ యం త్రాంగం రవీంద్ర నగర్ కు చెంది న ఉత్తూర్వార్ ఆనంద్లి %ం/శీ% రామచంద్ర ఇంటిని దుకాణాన్ని తనిఖీ చేయగా అతని వద్ద వి విధ వ్యక్తుల పేరు పై ఉన్న చె క్కులు – 5, ప్రామిసరీ నోట్లు రెండు, నాన్ జ్యుడీషరీ బాండ్ పేపర్లు రెండు, లభ్యమైనట్లు అ తనిపై తెలంగాణ మనీ లీడర్స్ చట్టం కింద కేసు నమోదు చే యబడినట్లు తెలిపారు. బాధి తుని ఫిర్యాదు మేరకు అప్పు గా తీసుకున్న బియ్యానికి మూ డు శాతం వడ్డీతో నాలుగు సం వత్సరాలు వడ్డీ చెల్లించిన త ర్వాత ఆర్థిక ఇబ్బందులు కార ణంగా చెల్లించలేకపోయిన ఫి ర్యాదు మేరకు ఈ యొక్క స్థలాన్ని అక్రమంగా సేల్ డీడ్ చేసుకొని బాధితుని అన్యా యం చేసిన నిందితురాలు నార్లవర్ రాధిక, భర్త సాంబశి వులపై తెలంగాణ మనీ లెండ ర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.

### ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలో

అధిక వడ్డీలు వసూలు చేస్తు న్నారని విశ్వసనీయ సమాచా రం మేరకు వరలక్ష్మి నగర్ కు చెందిన మేరకు మరాటే హే మంత్ కుమార్ %ం/శీ% దశరథ్ ఇంటి లో తనిఖీ చేయగా, దా దాపు 5% కన్నా ఎక్కువ వడ్డీ లు వసూలు చేస్తూ ఉండడం జరిగిందని, ఇతని ఇంటి వద్ద 20 చెక్కులు 21 డాక్యుమెంట్లు 27 ప్రామిసరీ నోట్లు ఒక మోడి గేజ్ డాక్యుమెంట్ లభించిందని ఇతనిపై తెలంగాణ మనీ లెండ ర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు.

### మావల పోలీస్ స్టేషన్ పరిధిలో

అధిక వడ్డీలు వసూలు చేస్తు న్నారని సమాచారం మేరకు ఎంప్లాయిస్ కాలనీకి చెందిన మేరకు ఏనుగు లక్ష్మారెడ్డి ఇం ట్లో తనిఖీ చేయగా, ఎలాంటి లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపా రాన్ని నిర్వహిస్తున్నట్లు అతని వద్ద రెండు డైరీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన ట్లు తెలిపారు. అధిక వడ్డీ వ్యా పారం చేస్తున్న టీచర్స్ కాలనీకి చెందిన గోపిడి నవీన్ రెడ్డి %ం/శీ% మోహన్ రెడ్డి ఇంటిని తనిఖీ చేయగా అతని వద్ద ఆరు ప్రా మిసరీ నోట్లు లభ్యమైనాయని అతనిపై తెలంగాణ మనీ లీడ ర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చే యడం జరిగింది అని తెలిపా రు.

### రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు.

అధిక వడ్డీ పేరుతో, ఫైనాన్స్ పేరుతో, ప్రజల నడ్డి విరుస్తున్న సమాచారం మే–రకు రాంపూర్ ఆర్ గ్రామం లో అన్నం ప్రభాకర్ %ం/శీ% గంగారెడ్డి ఇంటిని తనిఖీ చేయగా అతని వద్ద అక్రమం గా అనుమతులు లేకుండా ఫైనాన్స్ అధిక ధరలకు నిర్వ హిస్తున్నారని అతని వద్ద ఒక ఫైనాన్సు డైరీ ని స్వాధీనం చే సుకోవడం జరిగిందని తెలిపా రు. అధిక వడ్డీ పేరుతో, అను మతులు లేకుండా వడ్డీ వ్యాపా రం నిర్వహిస్తూ ప్రజలను మో సం చేస్తున్నారని సమాచారం మేరకు దాడి చేయగా భీమ్సరి గ్రామం లో గౌరు రమేష్ %ం/శీ% మల్లయ్య అనే వ్యక్తి వద్ద రెం డు ప్రామిసరీ నోట్లు, రెండు చెక్కులను స్వాధీనం చేసుకో వడం జరిగిందని, అతనిపై తె లంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ పై కేసు నమోదు చేయడం జరిగిం దని తెలిపారు.

### తాంసి పోలీస్ స్టేషన్ పరిధిలో

అక్రమంగా రైతుల వద్ద అధిక వడ్డీలు వసూలు చేసే కపర్ల గ్రా మానికి చెందిన గంద్రత్ అశోక్ %ం/శీ% చిన్నబాబు అనే వ్యక్తి ఇం టిని తనిఖీ చేయగా అతని వ ద్ద గిఫ్ట్ డీడ్లు, సేల్ డీడ్లు మూ డు, 5 కాళీ బ్యాంకు చెక్కులు , ఒక ప్రామిసరీ నోటు, ఒక నాన్ జుడిషియరీ స్టాంపు పేపరు, ఖాళీ సంతకం చేసిన వైట్ పే పర్లు లభించాయని, అతనిపై తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.

### బీంపూర్ మండలంలో

అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వ హిస్తున్న నిపాని గ్రామం లోని జిట్ట సుదర్శన్ రెడ్డి %ం/శీ% కిష్టారె డ్డి, ఇంటిని తనిఖీ చేయగా అతని వద్ద 7 స్టాంప్ పేపర్లు, ఒక పట్టా పాస్ బుక్ పేపర్లు లభించాయని, అతనిపై తెలం గాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో కే సు నమోదు చేయడం జరిగిం దని చెప్పారు.

